క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్ర భవనం పరిశీలన



పరిశీలిస్తున్న సీడీపీవో నర్సింగరాణి

సాక్షి ఎఫెక్ట్..

పెగడపల్లి: మండలంలోని బతికపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉంటున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మల్యాల సీడీపీవో నర్సింగరాణి బుధవారం పరిశీలించారు. 22న 'నిరుపయోగంగా అంగన్‌వాడీ కేంద్రం' శీర్షికన వార్త ప్రచురితమైంది. ఈమేరకు జిల్లా స్త్రీశిశు సంక్షేమ అధికారి నరేశ్‌ కుమార్‌ ఆదేశాల మేరకు కేంద్రాన్ని సీడీపీవో కేంద్రాన్ని సర్పంచ్‌ శోభారాణి, అంగన్‌వాడీ కార్యకర్త జమునతో కలిసి సందర్శించి స్థితిగతులను పరిశీలించారు. త్వరలో కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని 'సాక్షి'కి తెలిపారు.

వృద్ధాశ్రమానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

జగిత్యాలజోన్‌: జిల్లా కేంద్రంలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి దాతలు రూ.15వేల ఆర్థికసాయం బుధవారం అందజేశారు. బుగ్గారం మండలం గోపులాపూర్‌కు చెందిన పాకాల రాజగౌడ్‌ రూ.10,250, మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన గోపు అనిల్‌కుమార్‌ తన జన్మదినం సందర్భంగా రూ.5వేలు ఆశ్రమ నిర్వాహకుడు సూరజ్‌ శివ శంకర్‌కు అందజేశారు. మాజీ మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ గిరి నాగభూషణం, సభ్యులు అల్లాల ఆనందరావు, పాకాల పవన్‌, కొలపాక వంశీ, కాలగిరి బాపురెడ్డి, ఎనుగుర్తి ప్రసాద్‌, సునీత పాల్గొన్నారు.

మహబూబ్‌ అలీ సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న సురేశ్‌

కథలాపూర్‌: బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘం నేత మహబూబ్‌ అలీ చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్‌, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. ఈ మేరకు బుధవారం కథలాపూర్‌ మండలం సిరికొండలో కార్మిక సంఘం నేత మహబూబ్‌ అలీ వర్ధంతి నిర్వహించారు. అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు కొండ రాజయ్య, చెన్నవేని దశరథం, బత్తుల నరేశ్‌, రహీం, సమీర్‌, రామయ్య, వంశీకృష్ణ పాల్గొన్నారు.

బ్యాంక్‌ సేవల్లో మహిళలకు పెద్దపీట



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్‌

మేడిపెల్లి: గ్రామీణ ప్రాంత మహిళలకు పెద్దపీట వేయడంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ ముందు వరుసలో ఉందని ఆ సంస్థ చైర్మన్‌ శోభ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ శక్తి, స్వయం ఉపాధి నిధుల పేరిట తమ బ్యాంకు మహిళల అభ్యున్నతికి పాటు పడుతుందని, రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవలు విస్తరింపజేస్తామని శోభ పేర్కొన్నారు. రీజినల్‌ మేనేజర్‌ గంగాధర్‌, సర్పంచ్‌ వరలక్ష్మి, ఎంపీటీసీ దాస్‌, ఐకేపీ డీపీఎం మాణిక్యంరెడ్డి, బ్రాంచ్‌ మేనేజర్‌ సంతోష్‌ పాల్గొన్నారు.

కంటివెలుగు పథకం వినియోగించుకోవాలి

మల్లాపూర్‌: కంటివెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి వాహిని కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గుండంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటివెలుగు పథకంలో భాగంగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్‌ దనరేకుల మలు, ఎంపీటీసీ మామిడి మంజుల, ఉపసర్పంచ్‌ వేణు, పంచాయతీ కార్యదర్శి నోముల నారాయణరెడ్డి, కంటి వెలుగు పథకం ప్రత్యేక వైద్యుడు డాక్టర్‌ రాహుల్‌శర్మ, ఆప్తమాలజిస్టు బోడ రమేశ్‌, హెల్త్‌ సూపర్‌వైజర్లు శ్రీనివాస్‌, ఇందిర, నాయకులు సంతోష్‌ పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు వరం 'ముద్ర'

- ఎలాంటి పూచీకత్తు లేకుండా తక్కువ వడ్డీకి రుణాలు
- ఉపాధి పొందుతున్న నిరుద్యోగులు
- రాయికల్‌లో ఇప్పటివరకు 50 మందికి రూ.3కోట్ల రుణాలు



మెన్స్‌వేర్‌ నిర్వహిస్తున్న లబ్ధిదారు రాజేశ్‌



కిరాణం నడిపిస్తున్న లబ్ధిదారు శ్రీలత

రాయికల్‌: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర లోన్‌ పథకం నిరుపేదలకు, చిరువ్యాపారులకు వరంగా మారింది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. ఎలాంటి పూచీకత్తు లేకుండా తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణాలు అందించడంతో నిరుద్యోగులు ముందుకు వచ్చి రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతున్నారు. రాయికల్‌ పట్టణంతో పాటు మండలంలోని సుమారు 50 మంది నిరుద్యోగులకు కేవలం యూనియన్‌ బ్యాంక్‌ ఆధ్వర్యంలోనే రూ.3కోట్ల రుణాల వరకు అందజేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రుణాల ద్వారా నిరుద్యోగులు బట్టల దుకాణాలు, కిరాణం దుకాణం, మ్యాచింగ్‌ సెంటర్లు, లేడిస్‌ ఎంపోరియం, మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతున్నారు.

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



పట్టణంతో పాటు మండలంలోని నిరుద్యోగులు ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకోవాలి. ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.10లక్షల వరకు రుణాలు తక్కువ వడ్డీతో ఇస్తున్నాం. క్రమం తప్పకుండా చెల్లిస్తే మరిన్ని రుణాలు పొందే అవకాశం ఉంటుంది. – తిరుపాల్‌నాయక్‌, యూనియన్‌ బ్యాంక్‌ మేనేజర్‌

మెన్స్‌వేర్‌ నడిపిస్తున్న



నేను పట్టణంలో కల్యాణి మెన్స్‌వేర్‌ నడిపిస్తున్నాను. 4నెలల క్రితం షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా బట్టలు కాలిపోవడంతో ఆర్థికంగా నష్టపోయాను. ఈ ముద్ర రుణం ద్వారా రూ.5 లక్షలు లోన్‌ తీసుకుని మళ్లీ దుకాణం పెట్టుకుని నడుపుకుంటున్నాను. – పొట్టవత్తిని రాజేశ్‌, కల్యాణి మెన్స్‌వేర్‌, రాయికల్‌

కుట్టుమిషిన్లతో ఉపాధి



నేను రూ.2లక్షల ముద్ర రుణం తీసుకున్నాను. ఈ రుణంతో 10 కుట్టుమిషిన్లను తీసుకువచ్చి మిషిన్‌ నేర్చుకునే వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నాం. – మచ్చ స్వప్న, రాయికల్‌

మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు



అద్దె పరికరాలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్‌, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

సారంగాపూర్‌: రాష్ట్రంలో మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని జెడ్పీ చైర్‌పర్సన్‌ దావ వసంత, ఎమ్మెల్యే డాక్టర్‌ సంజయ్‌కుమార్‌, ఎమ్మెల్సీ ఎల్‌.రమణ అన్నారు. ఈ మేరకు బుధవారం బీర్‌పూర్‌ మండలం నర్సింహులపల్లెలో వ్యవసాయ పనిముట్లు అద్దెకు ఇచ్చే కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఎంపీపీ మసర్తి రమేశ్‌, కేడీసీసీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌ ముప్పాల రాంచందర్‌రావు, వైస్‌ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్‌రావు, డీఆర్‌డీఏ పీడీ సుధీర్‌, మాజీ జెడ్పీటీసీలు కొల్ముల రమణ, ముక్క శంకర్‌, ఏపీఎం రజిత, సర్పంచ్‌లు గుడిసె శ్రీమతి, రిక్కల ప్రభాకర్‌, ఎంపీటీసీలు ఎడ్ల సృజనాసుశీన్‌, ఆడెపు మల్లీశ్వరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్ల మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు నారపాక రమేశ్‌ పాల్గొన్నారు.

కేసీఆర్‌ పాలనతోనే గ్రామ స్వరాజ్యం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్‌

మల్యాల: సీఎం కేసీఆర్‌ పాలనతోనే గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారమైందని, పల్లెల్లో పల్లె ప్రగతి, హరితహారం, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలతో అభివృద్ధిలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ శంకుస్థాపన అన్నారు. ఈ మేరకు మండలంలోని సర్వాపూర్‌ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.34.60లక్షల విలువైన అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ ఆకుల గంగమ్మ, ఉపసర్పంచ్‌ ఇంద్రసేన్‌రెడ్డి, ఎంపీటీసీ సంగని రవి, జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, ఏఎంసీ చైర్మన్‌ నరేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్‌, ఆకుల నగేశ్‌, బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్‌, అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

కొడిమ్యాల: మండలంలోని నల్లగొండ శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్‌ను ఆలయ కార్యనిర్వహణాధికారి, సిబ్బంది ఆహ్వానించారు. ఫిబ్రవరి 1 నుంచి 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా 3న స్వామివారి కల్యాణోత్సవం, 5న రథోత్సవం జరుగుతాయని వారు పేర్కొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్లరూరల్‌: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన బూరం గంగపోచాలు అనే రైతు ఇటీవల మృతి చెందగా ఆయన భార్య పుష్పకు బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు రూ.5లక్షల రైతుబీమా చెక్కు అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన నక్క బొడ్డయ్య అనే రైతును ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సర్పంచ్‌ వనతడుపుల అంజయ్య, ఉపసర్పంచ్‌ సంకె రాకేశ్‌, ఎంపీటీసీ చిట్నేని లత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్‌ గుగ్గిళ్ల సురేశ్‌గౌడ్‌ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే

కోరుట్లరూరల్‌: మండలంలోని జోగిన్‌పెల్లి గ్రామంలోని గుట్టపై ఉన్న లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. ఎమ్మెల్యేకు శేషవస్త్రాలు, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌, సర్పంచులు దుంపాల నర్సు, అంజయ్య, భీమారెడ్డి, ఎంపీటీసీ గడికొప్పుల మాధురి పాల్గొన్నారు.

జలాశయాల వద్ద జెండా ఆవిష్కరణ



ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కథలాపూర్‌: అమృత్‌ సరోవర్‌ పథకం కింద కథలాపూర్‌ మండలంలోని నాలుగు జలాశయాల వద్ద గురువారం ప్రత్యేకంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించాలని మండలాధికారులు నిర్ణయించారు. ఉపాధిహామీ పథకంలో నీటి నిల్వలు పెంచే పనుల్లో భాగంగా మండలంలోని భూషణరావుపేటలో తుమ్మల చెరువు, చింతకుంటలో రెండు చెరువులు, తుర్తిలో ఊర చెరువులను పూర్తి చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం ఈ చెరువుల వద్ద ప్రత్యేకంగా జాతీయ జెండాను సీనియర్‌ సిటీజన్స్‌తో ఆవిష్కరించనున్నట్లు ఎంపీడీవో జనార్దన్‌, ఏపీవో రాజేందర్‌, ఈసీ లక్ష్మయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెరువుల వద్ద ఏర్పాట్లు చేశారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



అంతిమ యాత్రలో పాల్గొన్న అడ్లూరి లక్ష్మణ్‌

వెల్గటూర్‌: జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ మంగళవారం జగిత్యాల పర్యటన అనంతరం రాత్రి ధర్మపురి మీదుగా హైదరాబాద్‌ వెళ్తున్న క్రమంలో వెల్గటూర్‌ మండలం కిషన్‌రావుపేట స్టేజీవద్ద మొక్కట్రావుపేటకు చెందిన కూస రాజ్‌కుమార్‌ పవన్‌కళ్యాణ్‌ కాన్వాయ్‌ వెంట వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌ మృతుడి పార్థివదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్‌ చేశారు.

ఏసీడీ చార్జీలు వెంటనే రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న బీజేపీ శ్రేణులు



ఇబ్రహీంపట్నం: మాట్లాడుతున్న క్రిష్ణారావు

కోరుట్ల: ఏసీడీ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ పట్టణంలోని కల్లూర్‌రోడ్‌ సబ్‌స్టేషన్‌ వద్ద బుధవారం బీజేపీ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు సురభి నవీన్‌కుమార్‌ మాట్లాడారు. ఏసీడీ చార్జీల పేరిట ప్రభుత్వం విద్యుత్‌ వినియోగదారులపై పెనుభారం మోపుతోందని ఆరోపించారు. వెంటనే ఏసీడి చార్జీలు రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజల తరపున మరిన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బీజేపీ నాయకులు సాంబారి ప్రభాకర్‌, చెట్‌పల్లి సుఖేందర్‌గౌడ్‌, దాసరి రాజశేఖర్‌, పీసరి అశోక్‌, ఇందూరి తిరుమలవాసు, కౌన్సిలర్లు మాడవేని నరేశ్‌, పెండెం గణేశ్‌, మొలుమూరి లావణ్య, నాయకులు రాజమురళి, సిరిమల్ల ధనుంజయ్‌, సుధవేని మహేశ్‌, ముద్దం సత్యం, బోడ గంగాధర్‌, ఆకుల రంజిత్‌, దొనకెల నవీన్‌, శ్రీనివాస్‌,అవినాశ్‌, మాసం ప్రసాద్‌, రాజేందర్‌ పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

ఇబ్రహీంపట్నం: విద్యుత్‌ ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని టీపీసీసీ నాయకుడు జువ్వాడి క్రిష్ణారావు డిమాండ్‌ చేశారు. ఈ మేరకు మండలంలోని ఎర్దండి గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏసీడీ చార్జీల పేరుతో మధ్యతరగతి, పేద తరగతి ప్రజలపై అధికభారం పడుతోందని ఆయన అన్నారు. సమావేశంలో పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు లక్కిడి నర్సక్క, ఎస్సీ సెల్‌ అధ్యక్షుడు దుదిగాం గంగాధర్‌, పార్టీ సీనియర్‌ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయన్న, అందె మారుతి, జేసీబీ శంకర్‌, దుర్గాం శేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గమ్యం చేరేవరకు శ్రమించాలి



హైమాస్ట్‌ లైట్‌ను ప్రారంభిస్తున్న గంగాధర్‌రెడ్డి

మల్లాపూర్‌: విద్యార్థులు గమ్యం చేరేవరకు శ్రమించాలని సాధించా లని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గంగాధర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గుండంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన పరీక్ష పే చర్చాలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. అంతకుముందు గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద సొంత నిధులు రూ.25వేలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్‌లైట్‌ను ప్రారంభించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్‌, ఎంపీటీసీ, మండల ప్రధాన కార్యదర్శి గున్నాల శ్రీనివాస్‌, గుండంపల్లి ఉపసర్పంచ్‌ వేణు, మండల ఉపాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్‌ సీనియర్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కొడిమ్యాల: వరిపంటకు మెగిపురుగు, జింకు లోపం నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి పి.జ్యోతి సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని హిమ్మతరావుపేటలో వరిపొలాలను పరిశీలించారు. సర్పంచ్‌ పునుగోటి కృష్ణారావు, తిర్మలాపూర్‌ సింగిల్‌విండో చైర్మన్‌ రాజేందర్‌, ఏఈవో గ్రేష్మా పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

రాయికల్‌: మండలంలోని కుమ్మరిపల్లి, అల్లీపూర్‌, చింతలూరు గ్రామాల్లో బుధవారం మింగిపురుగు నివారణపై ఏఈవో ముక్తేశ్వర్‌ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఏఈవోలు మతాయి, రాజేశ్‌, సుమలత, పద్మ, సృజన, సర్పంచులు చింతలపల్లి స్వప్న, స్నేహ, అత్తినేని గంగారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్‌ మోహన్‌రావు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్‌ దేవయ్య, రైతు సంఘం నాయకులు నల్ల పవన్‌ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



జగిత్యాలరూరల్‌: ఓటరుకార్డు అందిస్తున్న అధికారి



రాయికల్‌: ఓటర్లకు సన్మానం



మల్లాపూర్‌: చిట్టాపూర్‌లో ప్రతిజ్ఞ



కథలాపూర్‌: పెగ్గెర్లలో ఓటరు ప్రతిజ్ఞ



మెట్‌పల్లి: ఓటర్‌ను సన్మానిస్తున్న అధికారులు

రాయికల్‌/కథలాపూర్‌/కోరుట్లరూరల్‌/పెగడపల్లి/మల్లాపూర్‌/ఇబ్రహీంపట్నం/జగిత్యాలరూరల్‌/మెట్‌పల్లి: జగిత్యాల జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఓటర్లతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్‌ ఓటర్లను, నూతనంగా ఓటుహక్కు పొందిన యువ ఓటర్లను సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

✦నూతన కమిటీ ఎన్నిక

మేడిపెల్లి: భీమారం మండలం కమ్మరిపేట్‌ గ్రామంలో బుధవారం అఖిల భారత యాదవ సంఘం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారం మండలానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రెబ్బస్‌ మల్లయ్య, ఉప అధ్యక్షులుగా తాలూకా గంగారాం, మల్లయ్య, గంగన్న, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు బక్కన్న, కార్యదర్శిగా సల్ల శంకర్‌, మల్లేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పలుమూరి మల్లేశ్‌ పేర్కొన్నారు.

✦గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్‌ ఫొటో పెట్టాలి

మల్లాపూర్‌: గణతంత్ర వేడుకల్లో తప్పనిసరిగా అంబేడ్కర్‌ ఫొటో పెట్టాలని అంబేడ్కర్‌ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేశ్‌ బుధవారం డిమాండ్‌ చేశారు. ప్రపంచంలోనే అతిగొప్ప లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్‌ని స్మరించుకునే విధంగా భారత గణతంత్ర దినోత్సవాల్లో ఆయన ఫొటో పెట్టేవిధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

✦జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు బదిలీలో అవకాశం కల్పించాలి

ఇబ్రహీంపట్నం: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా రెండేళ్ల సర్వీస్‌ నిబంధనలు సడలించి జీరో సర్వీస్‌తో 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు బదిలీ అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపెల్లి రవికుమార్‌ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి విన్నవించినట్లు తెలిపారు. బదిలీల్లో, ప్రమోషన్లలో జిల్లాలో ఉన్న అన్ని ఖాళీలను సూచించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మంతెన కౌశిక్‌కుమార్‌, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

✦పరీక్ష కేంద్రం మంజూరు చేయాలి

రాయికల్‌: మండలంలోని అల్లీపూర్‌ జెడ్పీహెచ్‌ఎస్‌ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం డైరెక్టరేట్‌ ఆఫ్‌ ఎగ్జామినేషన్‌ అధికారికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లీపూర్‌లో పరీక్ష కేంద్రం మంజూరు చేస్తే అల్లీపూర్‌తో పాటు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, ఉప్పుమడుగులోని కేజీబీవీ విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్సీ ఈసందర్భంగా పేర్కొన్నారు.

✦ప్రభుత్వ పాఠశాలకు సామగ్రి అందజేత

మెట్‌పల్లి: పట్టణంలోని అల్లూరి సీతారామరాజు తండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో పుస్తకాలు, ప్లేట్లు, పెన్నులు అందజేశారు. అధ్యక్షుడు కట్కం రాకేశ్‌, ఇల్లెందుల శ్రీనివాస్‌, ఇందూరి రాకేశ్‌, శ్రీకాంత్‌, బాస నర్సింగరావు ఉన్నారు.

సంఘ భవనాలకు నిధులు మంజూరు



మంత్రికి కృతజ్ఞతలు చెప్తున్న గ్రామస్తులు

ధర్మపురి: వివిధ కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌ కృషిపై హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండలంలోని రాజారం యాదవ సంఘ భవనానికి రూ.8లక్షలు, గౌడ సంఘం భవనానికి రూ.5లక్షలు మంజూరు చేశారు. మగ్గిడి, ఎడపెల్లి గ్రామాల్లోని పురాతన ఆంజనేయ స్వామి ఆలయంలో రీడింగ్‌ రూం గది నిర్మాణం కోసం రూ.5లక్షలు మంత్రి మంజూరు చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రిని కలిసి సన్మానించారు. మాజీ సర్పంచ్‌ జెల్ల బుచ్చన్న, యాదవ సంఘం అధ్యక్షుడు పెరుక రామన్న, గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర భీమయ్య, జైనా పీఏసీఎస్‌ చైర్మన్‌ సొల్ల నరేశ్‌, సర్పంచ్‌ దుర్గం శ్రీనివాస్‌, నేతకాని సంఘం జిల్లా నాయకులు దుర్గం రవీందర్‌ పాల్గొన్నారు.

సెలవు రద్దు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

జగిత్యాలటౌన్‌: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ ముగిసే వరకు ఉపాధ్యాయుల సెలవులను రద్దు చేయాలన్న ఉత్తర్వులను ప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్‌ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోగ రమేశ్‌, కొక్కుల రాంచంద్రం డిమాండ్‌ చేశారు. సెలవుల రద్దుకు జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.

దాడి చేసిన కేసులో ఇద్దరికి మూడేళ్ల జైలు శిక్ష

జగిత్యాలజోన్‌: ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, ఆయుధాలతో అకారణంగా ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపర్చిన కేసులో ఇద్దరు నిందితులకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల అసిస్టెంట్‌ సెషన్స్‌ జడ్జి కంచ ప్రసాద్‌ బుధవారం తీర్పు చెప్పారు. ఈ కేసులో బాధితుడిగా ఉన్న జిల్లా కేంద్రంలోని హన్మాన్‌వాడకు తిరుపతికి నిందితులు ఇద్దరూ చెరో రూ.10వేలు పరిహారం అందించాలని తీర్పు చెప్పారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన అనంతరం నిందితులైన శ్రీకాంత్‌, రాజుకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.